# కళాసీ కన్నాయ్

* ప్రసాద్ *

"జ్జోడు గొట్టా లోడమీద,
నిరి నిరి మువ్వా
జ్జోడు అగ్గిపెట్టెలంపినానే
నిరి నిరి మువ్వా"

నొక్కి, నొక్కి మత్తు మత్తుగా కూని రాగం తీస్తున్నాడు కళాసీ కన్నాయ్.

ఉక్కు పంజరంలాంటి ఎదుర్రొమ్ము విరిచి, మనిషి కొద్దిగా ముందుకువంగి, పగ్గాన్ని చేత్తో



*కాలవ కథలు చెప్పలేదు. కాని కథలకు కాణాచి కాలవ. బ్రమపడి చెప్పమని ప్రాధేయపడినా లాభంలేదు. గలగలా నవ్వేని సాగిపోతుంది. కాలవ చెప్పలేకపోతే ఏమిః కళాసీ కన్నాయ్‌ని అడుగుదాము.*

# "కళాసీ కన్నాయ్"

బట్టుకొని కాలవ కెదురుగా, పరకుల పడవను లాక్కుపోయే కళాసీకన్నాయ్—కళ్లేపల్లి తాటి తోపులో కాచిన కావు సారాయి పూటుగా పట్టించిన కన్నాయ్—

విశృలంగా, చిరుగాలి కెరటాలు గిలిగింతలు పెడితే, పలవుం అలలు అలలుగా రేగి మేను జలదరిస్తూంటే, ఆగుతూ సాగుతూ ప్రవేశించే పంట కాలువ వడిగితే కథ చెప్పలేదు. గట్టు వెంబడే విలువెత్తు లేచిఉన్న కాముగచెట్లు కథలు చెప్పలేవు. కాని — కళాసీ కన్నాయ్—ఏళయ్యోపడిలో— అతడి నుదురు ముడుచుకున్న ముడతలు విప్పితే మన గుండెల్ని పిండే కథ! మనలో జాలివి లాలించి, కరుణను మేల్కొల్పే గాథ విప్పి చెప్పుతాయి.

ఏనాడూ కన్నాయ్ ఆ కథను ఎవ్వరికీ విరుక చెప్పడు.

"తాతా! ఎందుకిట్లా నీలో నీవే కుములుతావ్" అని ఎవ్వరైనా ప్రశ్నిస్తే—

"అదంతేలే! అంతే" అని తిరిగి కూనిరాగం తీస్తాడు.

ఆ రాగంలో విషాదచ్ఛాయలు మచ్చుకైనా కన్పించవు. అతని హృదయం ఎప్పుడూ చెమర్చదు. కారణాల తోరణాల వాత దేనాడూ, తన మాటలతో కోటలు పేర్చి అలంకరించడు.

"తాతా! నీ కథ చెప్పకూడదూ? అంత రహస్యమా?" అని నే నో సారి అడిగితే—

ఏకళ నున్నాడో గాని—

"రహస్యం కాదులే బాబూ! విన్నవవసరంగా నొప్పియ్యాలి" అన్నాడు.

"ఫరవాలేదు చెప్పు తాతా! నీ దుఃఖంలో పాలు పంచుకొని సానుభూతి చిలకరించడానికి నంసిద్ధుణ్ణే" అని గట్టి పట్టు పట్టేసరికి—

ప్రారంభించాడు.

"ఒక్కొక్కళ్ళ కష్టాలు అనుభవిస్తేకే వుడతారంట బాబూ! నేనూ అళ్లల్లో ఒకే" అన్నాడు తిరిగి కన్నాయ్.

పంట కాలువ, కాలువ కావల కనకదుర్గమ్మ గుడి, గుడి దాటితే చెన్నమ్మ చెరువూ, చెరువు గట్టు మీద వెలసిన కుగ్రామం.

ఆ గ్రామంలోని జావపదానికి వారసుడై పుట్టాడు కన్నాయ్. పల్లెకారు కుటుంబంలో పుట్టి పెరిగాడు.

కాని కుటుంబ వృత్తి—పడవలు లాగటం, చేపలు పట్టడం — ఇవి పనేమీ గిట్టలేదు. ఇళ్లకు కన్నాలు వేయటం, చేతికందింది పట్టుకుపోవడం, జూదమాడటం—ఇవి అతడి వ్యాపారం.

అతడిలో ఇరవై ఏళ్ల యౌవనం మిడిసిపడుతూ ఎదురొమ్ములోంచి కొట్టొచ్చినట్లు కన్పించేది.

ఓ రాత్రి—చంద్రుడు కన్నులు తెరిచి వెన్నెల జల్లులు కురిపిస్తున్నాడు—చిన్న పిల్లలు వెన్నెల కుప్పలు పోసుకుంటూంటే—కన్నె పడుచులు ఒప్పుల కుప్పలు తిరుగుతున్నారు—చెట్టు చాటు నుంచి ఉన్నట్టుండి—

"ఛ్చ. ఛ్చ" అన్న శబ్దం విన్పించింది.

బెదిరి పరుగెత్తారు అమ్మాయిలు.

ఒక్కసీతాలు మాత్రం వెనుదిరిగి ఆగి—

"ఓరది?"

"... ... ..."


"ఓరది" తిరిగి రెట్టించింది సీతాలు.

చెట్టు సందుల్లోంచి, ఓ నల్లని విగ్రహం జారుకొంటూ వచ్చి సీతాలుముందర నిలిచింది.

"ఏటా కోతి పనులు కన్నాయ్ మావా! ఆడ పిల్లలం ఆడుకొంటావుంటే పిచ్చిచేష్టలిట్టనేనా చేసేది?"

మాటాడకుండా కన్నాయ్ సీతాలు కొంగు పట్టుకొన్నాడు.

"ఎదవ యాపాలెయ్యడమేగాని—పనా, పాటా? వాడవాడంతా బలాదూర్లు తిరగడమన్నా ఒంటరి ఆడోళ్లమీద చెయ్యి చేసుకోవడమన్నా"—



ఏకాగ్రత

చిత్రం—'గీత' (అడయార్)

అంటూనే కొంగు విదిలించుకొని పారిపోయింది.

దిగ్భ్రమలో పడ్డాడు కన్నాయ్—

"పిట్ట కావ గట్టిది. వల ఇసిరితే సులువుగ తప్పించుకున్నది" అనుకొన్నాడు.

కసిరికొట్టిందేకాని సీతాలుకి కన్నాయంటే మనసే!

అయితే లోకం దృష్టిలో అతడో దొంగ, దుర్మార్గుడు; అతణ్ణి మనువెట్లా చేసికొంటుంది? అయితే—

అయితే కన్నాయ్ సుందర విగ్రహం, అతడి బాహువుష్టి, నల్లగా నిగనిగలాడే శరీరం, అందమైన కోలముఖం—అవి మరచిపోయే దెట్లా?

మరో నాల్రోజులు పోయాక సీతాలు చెరువు కెళ్లింది నీళ్లకోసం. చీడిల దగ్గర ఎవ్వరూ లేరు-ఒక్క కన్నాయ్ తప్ప!

మెల్లగా మాట్లాడకుండా కుండ నీటితో నింపుకొని మెట్లెక్కి వస్తూన్నసీతాలుకు అడ్డంగా నిలిచాడు కన్నాయ్.

"దార్లోంచి తప్పుకోరామొద్దుమొగంవోడా." సీతాలు చీదరించుకొంది.

"చీదరించుకొంటే ఎట్టా? కలకాలం కాపరం చెయ్యాలి మరి!" కళ్లారుస్తూ, చేతులు తిప్పుతూ అన్నాడు కన్నాయ్.

"మరే విన్ను మనువు చేసుకోకేం"—వెటకారంగా అంది సీతాలు.

"నే నేటి చేతగానోణ్ణా ఏటి?"

"మొనగాడివైతే నలుగుర్లోనూ ఒప్పందసలు సెయ్యా సెయ్యా కలపాలిగాని దొంగలా దార్లు కాసి కాదు."

"అట్టనేం! సరే అయితే!"

"ముంగలగా నేను కోరిన నగెట్టి మరీ మనువు మాటాడుకోవాలి."

"ఏంటటి?"

"కరణంగారి సిన్నావిడి కనలమ్మగోరి కుందే అట్టాటి గొలుసు, అదే సెందరఅరం! అట్టాటిది పెట్టి మనువాడాలి"— చరచరా వెళ్లిపోయింది సీతాలు.

తల పంకించాడు కన్నాయ్.

మర్నాడు సరిగ్గా అదే వేళకు—కన్నాయ్ అక్కడ నేవి ఉన్నాడు.

సీతాలు రావడమే తరువాయి.

"ఇదుగో నీకోసం, నానా యాతనా పడి సెందర అరం తెచ్చా. మరి 'ఊ' అను."

హారం చేతిలోకి తీసికొని పరీక్షగా చూసింది సీతాలు.

"యాడిదిది?" —అనుమానంగా, దృఢంగా అడిగింది.

"యాడిదైతే నీ కెందుకు? నీ మనసు దీర్చినామగా, సైయ్యేనా?"

"యాడదో సెప్పకపోతే ఊర్కోను."

"అబ్బేసి! యాడుంచ్చె? గొప్పోళ్ల దగ్గర నిలవజేసి వుంటయ్! మన్లాటోళ్ల ఎల్లి దరిజాగా దెచ్చుకొంటరు." చిరునీసం మెలేసి చిటికేశాడు కన్నాయ్!

"కవలమ్మగారిదేనా?"—ఆమె చూపులు సూటి-, కోటకత్తులై కన్నాయ్ గుండెల్లో నాటుకున్నాయి.

"అయితే ఏం? మనం ... మనం తెచ్చుకో గూడదా?"

"ఛూ! సిగ్గూ శరమూ లేదుట్రా ముదనష్ట పోడా? దొంగుదనవి యారు సేసుకుంటారు? సేసుకు సుకపడేదేంది? దొంగోడి పెళ్లామంటే ఎంత నామర్దా! నీ గుండెలు రాతియి. నీబుద్దులు గోతిలో బుద్దులు. దొంగబుద్ది ఉన్నోడి బతుకు కందికంప బతుకే. ఎన్నాళ్లు తప్పించుకు తిరగ్గలవ్? ఓరో తీసికెల్లి కటకటాలెనక కూకోబెట్టారు. అంతే!—అట్టాంటోణ్ణి సేసుకొని నానేంసుక పడ్తాను? అంతకంటే ఉరేసుకొంటే మంచిది. బుద్ది మార్చుకొంటేనే మనువాడేది. ఉండు. ఇప్పుడే కర్ణంగారికి సెప్పొస్తా వుండు" అంటూ గొలుసు వేణిక్కించుకొని, విసవిసా నడిచి పోయింది సీతాలు.

దిగ్భ్రాంతుడై నిలుచున్న కన్నాయ్ చెవిలో గాలిహోరులో గింగురుమంటున్నాయ్ మాటలు-

"దొంగబుద్ది ఉన్నాడి బతుకు కందికంప బతుకే?";"అంతకంటేఉరేసుకొంటే మంచిది."

"దొంగయొదనవి ఓరు సేసుకొంటారు?"

ఇంక అక్కడ నిలువలేకపోయాడు. గట్టిగా-

"పోతున్నా సీతా. పోతున్నా. మళ్లా నీకు కనిపిచ్చేది, నాయంగా, కట్టపడి డబ్బు గడించి, దొంగగాకాకుండా, దొరబాబులా తయ్యారయ్యాకనే! పోతున్నా." ఆవేశంగా పరిగెట్టాడు ఎటో...

• • •

"ఇన్నాళ్గా బాబూ, మొదట్లో అట్టా పోయాడు కన్నాయ్. తర్వాత నాహా అగపట్లా వద్దాడు. పట్నమంతా నికోసం గాలించాడు. ఎవడూ నిశితలేదు. వారం రోజులు వస్తూండాడు. కాని.... లాభం లేకపోయింది. తిరిగి దొంగతనం చేసి బతుకుదామని మెరుపులా తోచినా, ఎంటనే తన్ని తనే నిసగించుకొనేవాడు. అట్టనే మరో రెండ్రోజులు గడిచేపాటికి—ఎవరో మిల్ట్రీ ఆయనొచ్చి కండబలిమిగల మొగోళ్లని ఎన్నికచేస్తన్నాడు యుద్ధంలోకి పంపటానికి. ఆ ఎన్నికలో పట్టుగా నిలిచినా! నన్ను అలీ ఘర్ పంపించారు. అప్పుడే ఆ కన్నాయ్ సచ్చిపోయాడు. ఈ కన్నాయ్... ఎదురుగ్గా ఉన్న నేను... తయారయ్యాను.

"అద తిండీ గిండీ బాగానే ఉండేదిగాని, బాబూ, డ్రిల్లంటూ ఆ డ్రిల్లు సేసేపాటికి పేణం సిలొచ్చేది... అట్టానే...

గిరుస ఐదేళ్లు గడిచిపోయాయ్. అప్పటికో మూడువేల రూకలు నిలవజేసినా.


## ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

# ఉగాది నవలల పోటీ

ప్రతి ఏడాది వలెనే శుభకృత్ సంవత్సరారంభ సమయంలో కూడా ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక నవలల పోటీ నిర్వహిస్తున్న దని ప్రకటించడానికి మిక్కిలి ఆనందిస్తున్నాము.

తెలుగు రచయితలు ఈ అవకాశం వినియోగించుకొనగల రని విశ్వసిస్తున్నాము.

ఉగాది పోటీలో గెలుపొందిన నవలలకు ఈ దిగువ పేర్కొన్న విధంగా బహుమతులు ఇవ్వడానికి నిశ్చయించాము:

**మొదటి బహుమతి రు 700 లు**

**రెండవ బహుమతి రు 500 లు**

**మూడవ బహుమతి రు 300 లు**

ఉగాది నవలల పోటీలో పాల్గొనేవారు పాటించవలసిన నిబంధనలు ఇవి:

1. రచన ఫుల్‌స్కేప్ సైజులో 250 పేజీలకు మించరాదు.
2. సిరాతో, కాగితానికి ఒకవైపునే వ్రాయాలి.
3. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
4. రచయితలు సాంఘిక, చారిత్రిక ఇతివృత్తం ఏదైనా ఎన్నుకొనవచ్చు.
5. అనువాదాలు పంపరాదు. స్వీయ రచనలు మాత్రమే పోటీకి పంపాలి.
6. బహుమతి పొందని రచనలలో ప్రచురణార్హమైనవి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
7. బహుమతి పొందని రచనలను, ప్రచురణార్హంకాని రచనలను రచయితలకు త్రిప్పిపంపగలము.
8. పోటీకి పంపే రచనల కవర్ల మీద 'ఉగాది నవలల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.

*బహుమతి పొందిన మూడు నవలలను శుభకృత్ ఉగాది సంచిక మొదలుకొని వరుసగా ప్రచురించగలము.*

**ఉగాది నవలల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరితేది**

**1962 ఫిబ్రవరి 21**

—ఎడిటర్

వంట్లో బాగులేదనే వంకతో మిల్ట్రీనుంచి తప్పించుకొని తిరిగి ఈ ఊరు చేరినా...

చేర్తానే సీతాలు ఇంటికాడి కెల్లినా...

ఎల్తానే సీతాలు ఊసు అడిగినా...

నన్ను చూసీ చూడంగానే-ఆల్లయ్య తలొంచు కొన్నాడు. ఆల్లమ్మ ఆవురుమంది.

"ఏటి కత!" అనడిగా అయోమయంగా.

మెల్లగా వాళ్లమ్మ వెక్కుతూ సెప్పింది—

సీతాల్ని సరంగు సర్రయ్యకిత్తానని మాటిచ్చి వాడంట ఆల్లయ్య. అది నసేమి ఒప్పుగో లేదంట!

'మాటిచ్చినాక తప్పేదిలేదు. బలవంతాన రెక్కవిరిచైనా సరే సరయ్యకియ్యక తప్ప'దని మొండికేశాడంట ఆల్లయ్య.

పెల్లికి ఏర్పాట్లయ్యా సేసుకున్నారంట... ఆ రేతిరి... సరిగా నడిజాముకాడ సీతాలు నిద్దర లేసి... ఈ కాలవకి, ఇదే కాలవకి వచ్చి, గంగమ్మ తల్లికి మనసారా మొక్కి తనపేణంతీసుకొందట."

కన్నాయ్ గొంతు గద్గదమైంది. క్షణంలో అతడి కళ్లల్లో కన్నీరు నిలిచింది. "ఈ కాలవ... ఇందులోని నీరు...నా సీతాల్ని మింగేసి మున్నుదిన్న పాములా ఎట్లా మెల్ల మెల్లగా సాగిపోతున్నాదో చూశారా అయ్యా?"

వెక్కుతూ అడిగాడు కన్నాయ్.

కలుక్కుమంది నా హృదయం.

కన్నీరు తుడుచుకొని, తిరిగి ప్రారంభించాడు.

"ఆనాటినుంచి పిచ్చిగా ఇట్టనే బతుకుతుండా. ఇంకేపని సెయ్య బుద్ధికాలేదు, కులవుర్తి తప్పు....

చూస్తూండగానే డబ్బుహరించిపోయిందయ్యా. సైగా దాన్ని మరిచిపోవాలని నానా యాతన పడ్డా. కాని కుదిరి సావలేదు. అందుకే మతి స్థిరంలేక, పిచ్చి భ్రమతో ఈ తాగుడు అలవాటు సేసుకొన్నా. తాగినప్పుడు నాకింకేటీ గుర్తుండదు. సల్లగా వుంటది. అదేదో సొరగంలో ఉన్నట్టుంటాది.

కాని... ఒక్కమాటయ్యా. సీతాలు మడిసి కాదు, దేవత! అది మంచిమాటలు సెప్పి, నన్ను మంచిదారిలోకి తెచ్చినాది కాని లేకుంటే పిచ్చికుక్కనై దిక్కులేని సావు సచ్చేవోణ్ణి బాబూ! దొంగ ఎదవ బతుకు బతికేవోణ్ణి. నా మనసు ఇరిసేసినన్ను మంచోణ్ణిగా పెద్ద మడిసిగా తయారుచేసింది. అదే లేకుంటే జైలు గోడల మద్దెన పడి మగ్గి మగ్గి ఏనాడో బుగ్గయిపోయే వాణ్ణి. అది నన్ను మడిసిని సేసింది... అది నన్ను మనసున్న మడిసిని సేసింది....

దయాదాచ్చిన్యం అంటే తెలీనోడికి, బరిసెలా బల్లేలా కన్నాలెయ్యటాలూతప్పితే మరో యవ్వారం తెలీనోడికి జాలీ, దయా అన్న మాటలు నేరిపి, మామూలు మడిసిని సేసిందయ్యా!

# "కళాసీ కన్నాయ్"

అట్టాంటి పని ఏ ఆడదీ అంత తేలిగ్గా సేయ గల్దో నువ్వే చెప్పయ్యా. కాని అంతవరకే అది బతికుంది. వెలుగు చూపి నటుక్కున అది ఆరి పోనాది. మెరుపులా మాయమయ్యిందిగాని, ఈ దీపం నారెయ్యల్లా ఎలుగుతూ బతుకు తెల్లార్చకుండానే మద్దెలోనె ఎల్లిపోయిందయ్యా. ఇట్టె నాకు మంచిదారి చూపిచ్చి అట్టే సికలా తుర్రుమంది బాబూ. నాకోసం ఎదురు తెన్నులన్నా సూళ్లేదు. నన్ను తోడుగానూ తీసుకు పోలేదు. ఎట్ట నచ్చేది? వద్దామన్నా ఎదురుగా కళ్లకు కట్టినట్లు కాపడి...

"నవ్వొద్దు. నవ్వొద్దు. నవ్వొద్దు మావో" అని కళ్ల నీళ్లెట్టుకుంటాది.

రోజులిట్టా గడుస్తూండగా...

మొన్నటికి మొన్న ఓ చిత్తరం జరిగింది. సరంగు సర్రాయ్‌గాడు తెరచాపవాటం మారుత్తూన్నవాడల్లా కొయ్యిరిగి కాలవలో పడి కొట్టుకొంటున్నాడు. ఈ కాలవ పొంగి పొర్లుతూ సుళ్లు తిరుగుతుండాదిగా? ఈతొచ్చినా, అడికి పట్టుసిక్క నవ్వటం లేదు. నిలదొక్కుకోలేక నీటి సుళ్లల్లో గింగిరాలు తిరుగుతుండాడు.

'సస్తే సచ్చనీ. ఎదవనయ్యాలు. నా బతుకు బుగ్గిపాలు సేసిందీడేగా' అనుకుని మెదలకుండా వున్నా.

అంతలో నా కళ్లెదుట... అదేటి...నీళ్లలోంచి ఓ ముకం...అదే సీతాలు ముకం...

సీతాలు కాపడిసెప్పినాదికదా!

'వాగురించేనా అణ్ణే, నా మీద పేముంటే కాపాడు' అందయ్యా.

ఎగిరి నీళ్లల్లో దూకి ఆమెను పట్టుకోబోయేతలికి ఆమె మాయమైంది. చేతిలో... చేతిలో సర్రాయ్‌గాడు చిక్కి కొట్టుమిట్టాడుతున్నాడు.

అణ్ణి పడవలోకి జేరేసి, డొక్కలు నొక్కి

## 'మన తెలుగుతల్లి'

సహృదయులు అయిన తెలుగు వారి సహాయ సహకారాలతో, పాఠకుల చేయూతతో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక త్వరలోనే 'మన తెలుగుతల్లి' శీర్షిక ప్రచురణ ప్రారంభించగలదని తెలియ పరచుతున్నాము.

—ఎడిటర్

తాగిన నీరు కక్కించి, పేణం నిలబెట్టానయ్యా."

ఇక్కడ ఆగాడు కన్నాయ్... ఆగి ప్రక్కనే ఉన్న కావుసారాసీసాలోంచి ఒక గుక్క పట్టాడు.

"ఆ రోజు కనిపించింది నా సీతాలేనయ్యా! నా సీతాలే! అది బతికేఉంది. బతికుండే నీళ్లల్లో దాగుంది. నాతో దాగుడుమూత లాడతాఉంది. అదెప్పుడో బయటికొస్తుంది. అందాకా ఆ నీళ్లల్లోనే అదుంటుంది. ఆ నీటిపైనే నా బతుకునీ, నా నావనీ లాక్కుంటూ వుంటా! ఆ నీటిమీదే నా బతుకుని కుంటెద్దు బండి నాగినట్టు లాక్కెల్తా... ఈ నీటికీ నాకూ లంకె... ఆ నీటిని నా తెడ్డుతో చిందించి, చిందించి, నా సుక్కానితో కోసి కోసి రాసి రాపెట్టి, నావా బాదలూ పెట్టి నా సీతాల్ని నాకిప్పియ్యమనడుగుతా! లేకుంటే నేనే సివరకి ఆ నీటికి బలై పోతా...

నేనే ఆ నీటికి బలై... బలై పోతా!... లేకుంటే....లేకుంటే... నీటిని నీర్సి సెండాడి... నీర్సిసెండాడి....సీతాల్ని...నా సీతాల్ని...సంపి దిచ్చుకొత్తా.... సంపి... అప్పా..."

తాగిన మైకంలో తూలుతూ, తూగుతూ కూచున్నవాడు కూచున్నట్టే పడుకున్నాడు కన్నాయ్.

నిట్టూరుస్తూ వెనుదిరిగి వచ్చేశా.

• • •

మర్నాడు పొద్దుటే కాలవ గట్టు కెళ్లాను. మా ఊరునించి పోలవరం వెళ్లాల్సిన రాదారి పడవ ఇంకా బయల్దేరలేదు. తెల్లారగట్ట తొలి కోడి కూతకే బయల్దేరాల్సిన నావ ఎంచేత బయల్దేరలేదా అని ఆలోచిస్తూంది నాబుర్ర. కళ్లు కళాసీ కన్నాయ్‌కోసం ఆత్రుతగా వెతికాయ్.

అల్లంత దూరంలో చాలామంది గుమిగూడి ఉన్నారు. అటుపక్కగా పరుగెత్తాను.

జనం మధ్యలో... మధ్యలో కన్నాయ్... కళాసీ కన్నాయ్ శవం!

అప్రయత్నంగా ఒకే ఒక కన్నీటిచుక్క నా కంటి నుంచిరాలింది.

ఇటు తిరిగి కళ్లు తుడుచుకొంటూ... ఎదురుగా అనంత జలరాశి! మహా ప్రవాహం, కాలవలో మెలిదిరిగి ఉరకలువేస్తూ గమ్యం వేపు పగబట్టిన తాచులా వంకర టింకరగా పరుగులు పెడుతూంది!...హు! విధి....విధి! ...

కాలప్రవాహం కూడా కాలవ ప్రవాహం లాంటిదే!

కాలవకథల్నైతే చెప్పలేదుకాని, ఎన్నో కథలకు కాణాచి కాలవ! అందుకే కథ చెప్పమని కాలవ నడిగితే వేదాంత ధోరణిలో వెర్రి నవ్వు గలగలా నవ్వేసి సాగిపోతుంది.

కథ కావాలంటే కాలవా చెప్పదు, చెట్టూ చెప్పవ్, నీలాకాశం చెప్పదూ, నీళ్లూ చెప్పవ్, నీళ్లలో సాగే నావా చెప్పదు. నావ మీదుండే కళాసీలూ, సరంగులూ.... కన్నాయ్‌లూ కథలు చెప్తారు. గుండెలు పిండే కథలు! ★